
జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :223 పేజీలు 8 వెల : 5 శనివారం 26 ఏప్రిల్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
టారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



2వ పేజీ

## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు



2వ పేజీ

## పాక్ పౌరుల జాబితా పంపండి

రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం

అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



# ఉగ్రవాదంపై పోరులో కేంద్రానికి అండగా ఉంటాం..

న్యూఢిల్లీ:ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వం అండగా నిలుస్తారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని అన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ముఖ్యమంత్రి అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈమేరకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, హింసను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. పహల్గామ్ బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలిపారు. భారతదేశ భద్రతను కాపాడే విషయంలో మోదీ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు

**పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, హింసను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. పహల్గామ్ బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలిపారు.**

ఉంటుందని స్పష్టం చేశారు.మే 2వ తేదీన చేపట్టే రాజధాని పనుల పున:ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ.. రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పనులు పున:ప్రారంభించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధానమంత్రి అంగీకారం తెలిపారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని, ఆర్ఐఎన్ఎల్ గురించి ప్రధానికి సీఎం వివరించారు.ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టీపీసీ, ఆర్సెలర్ మిటల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు మద్దతు, అలాగే బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు విషయంలోనూ ప్రధానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆరామ్‌కో భాగస్వామ్యాన్ని ఖరారు చేయడంతో అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలం కూడా సందర్శించాలని నరేంద్రమోదీని చంద్రబాబు కోరారు.

## ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు

ఉగ్రవాద చర్యలను తుదముట్టించాలన్న హోంమంత్రి

2వ పేజీ





## పిఠాపురంలో వందపడకల ఆస్పత్రికి పవన్ శంకుస్థాపన

**కాకినాడ:**పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏపీ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడం అని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేస్తే యాక్షన్ తీసుకుంటాం అని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఇక, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సారథ్యంలో పిఠాపురం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది అని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశాం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం అని వెల్లడించారు.



2వ పేజీ

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం

శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



2వ పేజీ

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు



2వ పేజీ

## శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ

కుటుంబ సభ్యుల రోదనలతో కన్నీరు చిందించిన యోగి



2వ పేజీ

## జబులు నింపుకునేందుకే కాళేశ్వరం

వచ్చే కేబినెట్‌లో ఎస్‌డీఎస్‌పై చర్చించి చర్యలు

బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

**సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**

హైదరాబాద్: హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.



భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫీన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

న్యూఢిల్లీ:కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం ఆదేశాలు
ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంపై తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి సూచించింది. కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై ప్రైవేటు మత్స్యకారుల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు ఇచ్చింది. ఏపీ వెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సుప్రీంకోర్టు ఆదేశాలను సరిగా అమలు చేస్తున్నారో లేదోనని నివేదిక ఇవ్వాలని చెప్పింది. కొల్లేరు సరిహద్దులను పరిశీలించాలి, నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు స్టాండింగ్ కమిటీ- తీర్మానాలను, కొల్లేరు సరిహద్దులపై ఆర్ సుకుమార్ కమిటీ- ఇచ్చిన నివేదికను పరిశీలించి సమస్యను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని సూచించింది. వన్యప్రాణుల సంరక్షణ చట్టంకు అనుగుణంగా కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యం నోటిఫై చేశారా ? కొల్లేరులో ఉన్న ప్రైవేటు భూ యజమానుల హక్కులను ఎలా సెటిల్ చేశారు. 12 వారాల్లోగా సుప్రీంకోర్టులో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## పాక్ పౌరుల జాబితా పంపండి

న్యూఢిల్లీ: ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు
సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

సిద్దిపేట: వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో
మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం



శ్రీనగర్: పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం

### హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం
### ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి




నిజామాబాద్: వరంగల్ రజతోత్సవ సభో కాంగ్రెస్, బిజెపిల హామీలను వారి మోసాలను నిలదీస్తామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో భ్రమపెట్టడం అలవాటు చేసుకున్నారని అన్నారు. రైతురాజ్యం రావాలని, దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మళ్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. ఆనాడు రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్‌ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని
తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..ఏడాదిన్నర దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.ఎన్నిసార్లు అబద్ధాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు. వరంగల్ సభతో ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని అన్నారు.

# కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

న్యూఢిల్లీ: కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హాఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఎల్‌ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు
నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు- ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునదీ జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి. ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ టీఆర్‌ఎఫ్ ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది టూరిస్టుల మరణించారు. దీంతో ప్రజలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అరేబియా సముద్రంలోకి భారత నేవీ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రవేశించింది. ఇది ప్రస్తుతం పాకిస్తాన్ దిశలో ఉంది. భారత నేవీ సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఖచ్చితంగా ఛేదించే పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించింది. ఇదిలా ఉంటే, మరోవైపు భారత వైమానిక దళం తన కీలకమైన సైనిక విన్యాసాలను చేపట్టింది. ఎక్సర్సైజ్ ఆక్రమన్ పేరు భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. గురువారం సెంట్రల్ సెక్టార్‌లో పెద్ద ఎత్తున వార్ గేమ్ ఎక్సర్సైజ్ నిర్వహించింది. పర్వతాలు, భూతల లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యాలపై దృష్టి పెట్టింది. ఈ ఎక్సర్సైజ్‌లో రాఫెల్ యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. ఇందులో లాంగ్ రేంజ్ దాడులు, శత్రు స్థావరాలపైన దాడుల వంటి వాటిని నిర్వహించాయి. వైమానిక దళాని చెందిన కీలక ఆస్తులు పలు వైమానిక స్థావరాల నుంచి తూర్పు వైపుగా తరలించినట్లు- తెలుస్తోంది. పంజాబ్ అంబాలాలో, పశ్చిమ బెంగాల్ హషిమారాలో వైమానిక దళం రెండు రాఫెల్ స్క్వాడ్రన్లను మోహరించింది.

## ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

విశాఖపట్టణం: పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి అంతిమయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్‌కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని కావలికి చెందిన మధుసూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన
నిలుస్తుందని ధైర్యం చెప్పారు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ... ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని, టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతుంటే బాధాకరంగా అనిపించిదని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండిచాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

## జబులు నింపుకునేందుకే కాళేశ్వరం

హైదరాబాద్:రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ల నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళు ్ళ.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ



కాన్పూర్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా విహార యాత్రకు వచ్చిన వారికి విషాదమే మిగిలింది. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో కాన్పూర్‌కు చెందిన శుభం ద్వివేది ఒకరు. భార్యతో కలిసి శుభం వివాహరయాత్రకు పహల్గామ్‌కు వచ్చి ఉగ్రతూటాలకు బలయ్యారు. శుభంకు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. విహహం జరిగి, ఎంతో మంచి భవిష్యత్ ఉన్న శుభం.. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం ప్రతిఒక్కరినీ కలిచి వేసింది. అలాగే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా తీవ్ర భావోద్వేనికి గురయ్యారు. కన్నీరు పెట్టు-న్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.ఉగ్రమూకల దాడిలో అమరుడైన శుభం ద్వివేది కుటుంబాన్ని పరామర్శించేందుకు యూపీ సీఎం యోగి వెళ్లారు. సీఎంను చూడగానే శుభం భార్య ఐష్ణయ కన్నీరుమున్నీరుగా విలపించారు. శుభం తండ్రిని ముఖ్యమంత్రి ఓదార్చారు. తప్పుకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శుభం తల్లిదండ్రులకు ఆయన ఒక్కడే సంతానమని, రెండు నెలల క్రితమే వివాహం జరిగినట్లు చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే శుభం కుటుంబ సభ్యులకు సీఎం యోగి సానుభూతిని తెలియజేశారు.కాగా.. శుభం ఇంటికి సీఎం యోగా వెళ్లగానే అక్కడ ఒక ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొంది. సీఎంను చూడగానే శుభం కుటుంబసభ్యులు కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శుభం భార్య చెప్పిన మాటలతో ముఖ్యమంత్రి యోగి కూడా చలించిపోయారు. 'ఉగ్రమూకల దాడిలో నా భర్త మరణించాడు.. సార్ మేము ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నాం' అంటూ కన్నీరు పెట్టుకుంటూ ఐష్ణయ చెప్పిన మాటలతో యూపీ సీఎం కూడా తనను తాను నియంత్రించుకోలేకపోయారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని.. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యూపీ సీఎం యోగి.. శుభం ఇంటి నుంచి కన్నీరు పెట్టుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసి నెటిజన్లు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఇక.. శుభం ద్వివేది అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ అధికారికి లాంఛనాలతో నిర్వహించారు. దేవోరి ఘాట్‌లో వేలాది మంది ప్రజలు శుభంకు కన్నీటితో వీడ్కోలు పలికారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# తెలంగాణ ఉద్యమానికి సిద్ధిపేటకు పేగు బంధం

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈ పాదయాత్ర బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నది నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారు
చాలా పార్టీలు పుడుతుంటాయి పోతుంటాయి కానీ బిఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని ముద్దాడింది.
కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసింది14 ఏళ్ల ఉద్యమం, 10 ఏళ్ల ప్రభుత్వం ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం. ఏ పాత్ర అయినా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షం.లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి అనాడు రామదండు కదిలింది.
నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలింది.సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాం పల్లి అమర వీరుల స్థూపం నుండి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత పాదయాత్ర.
అమర వీరుల కు నివాళ్లు అర్పించి. జెండా ఊపి పాదయాత్ర ను ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్:
జోహార్ తెలంగాణ అమరవీరులకు
కాశ్మీర్ పెహల్గంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం.
మన సిద్దిపేట నుండి పాదయాత్రలో బయలుదేరినటువంటి విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాను.







44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది 27వ తేదీన వరంగల్ లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు అవినావాభావ సంబంధం ఉంది.

ఆనాటి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష కైనా, 2001లో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభమైన సందర్భమైన సిద్దిపేటకు పేగు బంధం ఉంది.
మీరు చేస్తున్న ఈ పాదయాత్ర రేపటి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నది. బిఆర్ఎస్ పార్టీ పుట్టిన నాడు చాలామంది చాలా రకాలుగా మాట్లాడారు. గాలి బుడగ లాంటిది పాల పొంగు లాంటిదని అమాసకు పుట్టింది పున్నానికి పోతది అని కూడా అన్నారు.
మనల్ని అన్న వాళ్లు ఆగమయ్యారు తప్ప టిఆర్ఎస్ పార్టీ ఆగం కాలేదు. చాలా పార్టీలు పుడుతుంటాయి పోతుంటాయి కానీ బిఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని ముద్దాడింది.
తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా చరిత్రలో నిలిచింది. కేసీఆర్ నాయకత్వంలో అంబేద్కర్, గాంధీల మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాం.
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అని అన్నారు. అదే పద్ధతిలో కెసిఆర్, ప్రొఫెసర్ జయశంకర్ ప్రజలందరికీ తెలంగాణ ఎందుకు అవసరమో బోధించారు. సమైక్యవాదులపై, ఢిల్లీ పెద్దలపై పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించారు.
1969లో చాలామంది అమరులయ్యారు. ఎంతోమంది విద్యార్థులు మరణించారు. పోలీస్ కాల్పుల్లో 369 మంది చనిపోయారు. ఆనాటి హింసను దృష్టిలో పెట్టుకొని మలిదశ ఉద్యమంలో కేసీఆర్, గాంధీ చూపిన బాటలో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపారు.
14 ఏళ్ల ఉద్యమం, 10 ఏళ్ల ప్రభుత్వం ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం. ఏ పాత్ర అయినా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షం.

# నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం తనిఖీలు వనపర్తి డిఎస్పీ:

**వనపర్తి జిల్లాఉదయం న్యూస్**

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపైన చర్యలు తప్పవు కాలనీలలో కొత్త వ్యక్తుల కదలికను పోలీసులకు సమాచారం ఇవ్వాలివనపర్తి-ఏప్రిల్ -25: శుక్రవారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వర రావు, వనపర్తి సీఐ,ఎం. క్రిష్ణయ్య గార్ల ఆధ్వర్యంలో సీఐలు -01 ఎస్సైలు -11 మంది మొత్తం 70 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వనపర్తి పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పీర్లగుట్ట డబుల్ బెడ్ రూమ్స్ దగ్గర పోలీసులు ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు నిర్వహించి సుమారు 100 ఇళ్లను సోదాలు చేశారు.
పత్రాలు సరిగా లేని మరియు నెంబర్ ప్లేట్ లేని
ద్విచక్రవాహనాలుజిమొత్తం 24 వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి వనపర్తి పట్టణ పోలీస్‌స్టేషన్ కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ గారు మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కా ల మరియు గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం, పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా,గుట్కా,గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడకూడదన్నారు.వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.
డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదు మరియు ఇన్సూరెన్స్ గడువు ముగిషాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలి. మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగేమెదలాలని సూచించారు.మహిళ పట్ల, చిన్న పిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

# ఆదివాసీ స్పెషల్ డి.ఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి.

**ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ నియామక చట్టం ఆర్డినెన్స్ జారీ చేయాలి.**

**చింతపల్లి(అరకులోయ ఉదయం న్యూస్)**



ఆదివాసీ గిరిజన సంఘం. షెడ్యూల్ ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిపికేషన్ విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి మండలం చౌడు పల్లి పంచాయతీ రత్నగిరి కాలనీ లో. గిరిజన నిరుద్యోగులతో నిరసన కార్యక్రమం ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగింది. అరకులోఎన్నికల సభలో ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పస్తామని ఆదివాసులకు హామీ ఇచ్చారు కానీ మెగా డీఎస్సీలో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగింది..పాడేరు ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖలో 400 పోస్టులు నోటిఫై చేశారని ఆదివాసులకు కేవలం ఆదివాసులకు 24 పోస్టులు కేటాయించి నోటిఫికేషన్ విడుదల చేశారు. .ఆదివాసి షెడ్యూల్ ప్రాతంలో 1/70 చట్టం ప్రకారం శాశ్వత నివాసాలకు అనుమతి లేనిగిరిజనేతరులకు 376 పోస్టులు కేటాయించడం ఆదివాసులకు తీరని అన్యాయం,ద్రోహం చేయడమే? ...రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు 100 శాతం ఉపాధ్యాయ నియామకాలు కల్పించుటకు ప్రత్యేక ఆర్డినేన్స్ తీసుకొచ్చి ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ఏప్రెల్ 30 తేదీలోగా విడుదల చేసి ఆదివాసీ నిరుద్యోగులతో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి.
ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్ లో ఆదివాసీ నిరుద్యోగయువకులుఆదివాసులతో రాష్ట్ర ఏజెన్సీ వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండలకమిటీ సభ్యులు మజ్జి రాంబాబు. డీఎస్సీ పోస్టులు కోసం ఎదురుచూస్తున్న గిరిజన నిరుద్యోగులు ఎస్ . శ్రీకాంత్, కే.వెంకటరమణ, కే శ్రీహరి, కే జోగేశ్వరరావు, కే,ఝాన్సి భాగ్యరాజు ,జాగేశ్వరరావు, సరోజినీ, జీవన్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ ప్రజాసంఘాల కొవ్వొత్తుల ర్యాలీ.

**(సిపిఎం) ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



(సిపిఎం) అనుబంధ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బద్వేలు నాలుగు రోడ్ల సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు గురువారం రాత్రి కాశ్మీర్ పహాల్గాన్ పర్యాటక ప్రాంతంలో పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలు చేసిన దాడులను ఖండిస్తూ దేశంలో శాంతిని నెలకొల్పాలని ఉగ్రవాద సంస్థలను రూపుమాపాలని, దాడులకు పాల్పడి అమాయక ప్రాణాలు తీసిన నిందితులకు ఉరిశిక్ష విధించాలని కోరుతూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను మాట్లాడుతూ
జమ్మూ కాశ్మీర్ లోని పహల్గావ్ పర్యాటక ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పుల జరిపి 28 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్నారు. ఈ సంఘటనను పిరికిపందా చర్యగా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు.ఉగ్రవాదుల కాల్పులలో అసువులుబాసిన, నేలకొరిగిన భారత ముద్దు బిడ్డలకు కన్నీటి నివాళులు అర్పిస్తూ ప్రగాడ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు,స్వల్పంగా గాయపడ్డవారు,తీవ్రంగా గాయపడ్డా వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు.మృతిచెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. అక్కడ తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడాలని అందుకు అందరూ సహకరించాలని సంయమనంతో సామరస్యపూర్వకంగా సోదరభావంతో మెలగాలని అన్నారు మృతి చెందిన కుటుంబాలకు భారత ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి 5 కోట్ల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు ముష్కరులను పట్టుకొని కులము, మతము , భేదం లేకుండా ఉరిశిక్ష వేయాలన్నారు,భారత ప్రభుత్వం ఉగ్రవాదులను ఏరివేతలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా మరియు అశ్రద్ధగా నడుచుకోకుండా ఉక్కుపాదం మోపాలని, అన్నారు భారతదేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉన్నదని, ఇలాంటి సంఘటనలను భారతదేశ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు, ఉగ్రవాదులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దెబ్బకు దెబ్బ తీసి సరైన గుణపాఠం నేర్పాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పటాన్ చాంద్ భాషా, పట్టణ అధ్యక్షులు షేక్ అన్వర్ భాష, పట్టణ నాయకులు ఖాజాగౌస్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, పట్టణ నాయకులు ఎస్. జి నాగార్జున, కె.శివకుమార్, డి. హరి, జి. రాజగోపాల్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం. చిన్ని, పట్టణ అధ్యక్షులు ఎస్.ఎం షరీఫ్, పట్టణ నాయకులు షేక్ ఫాతిమా,ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాళ్లు పి. మోక్షమ్మ, షేక్ మస్తాన్ బీ, షేక్ ఖైరోన్ బీ, ఫాతిమా, నాగరత్నమ్మ,చేతి
వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు చెప్పలి సుబ్బరాయుడు,గంప సుబ్బరాయుడు, వికలాంగుల సంఘం పట్టణ నాయకులు వెంకటపతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికీ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఫోన్

**హైదరాబాద్ లో 208 మంది పాకిస్తానీలు వీరిని రెండు రోజుల్లో వారి స్వదేశానికి పంపించాలని ఆదేశించారు..!**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**





కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ పౌరులను భారత్ విడిచి వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాక్ దేశస్తులను గుర్తించి వెనక్కి పంపాలని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పాకిస్తానీల వీసాలు రద్దు చేశారు. హైదరాబాద్‌లో పాకిస్తానీయులపై పోలీసులు నజర్ పెట్టారు. పాక్ పౌరుల వివరాలు సేకరించారు. 208 మంది పాకిస్తానీలు హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించారు వీరిని రెండు రోజుల్లో వారి స్వదేశానికి పంపించాలని ఆదేశించారు.

# జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై దాడిపట్ల ముస్లిం సంఘాల నిరసన..

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం వద్ద పర్యాటకులపై సాయుధ ముష్కరుల దాడిని ఆళ్లగడ్డ ముస్లిం సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మసీదులో ప్రార్థనలు నిర్వహించి శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్, ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమీర్ భాషా లు మాట్లాడుతూ ఇది అత్యంత హేయమైన చర్య అని.. ఇస్లాంలో ఇటువంటి మతపరమైన చర్యలకు తావు లేదని పేర్కొన్నారు.

# విద్యార్థులను మార్కుల యంత్రాలుగా మార్చకండి..... ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు లక్ష్మీరాజా...



**ద్వేలు ఉదయం ప్రతినిధి**

ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజ్ నందు విద్యార్థులు -మార్కుల యంత్రాలు -విలువలు అనే అంశం మీద ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బి లక్ష్మీరాజ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బి లక్ష్మీరాజా ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ వీర సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నం ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకురాలిపై ఓ విద్యార్థి చెప్పుతో దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రుల పైన సమాజం పైన ఉపాధ్యాయ అధ్యాపకుల పైన ఉంది అని తెలిపారు. విద్యార్థులను మార్కుల యంత్రాలుగా చూడటం వలన తయారు చేయటం వలన ఈ సమాజానికి ఈ దేశానికి ఉపయోగం ఉండదన్నారు. సమాజ మార్పు కోసం సమాజంలో జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకొని సమ సమాజం నిర్మించుటలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు.

విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యార్థుల తల్లిదండ్రుల తర్వాత గురువు నిరంతరం శ్రమిస్తాడు అన్నది నగ్న సత్యం. అయితే ఇటీవల కాలంలో స్వల్ప దండనలకు కూడా విద్యార్థుల తల్లిదండ్రులు జోక్యం చేసుకొని గురువులపై దాడులకు తెగబడమనేది సమాజాన్ని అట్టడుగుకు తీసుకు వెళ్లేలా కనిపిస్తుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను మార్కుల యంత్రాలుగా చూసి వారికి వచ్చిన మార్కులను ఇతర విద్యార్థులకు వచ్చిన మార్కులతో పోల్చుకుంటూ మరిన్ని మార్పులు తెచ్చుకోవాలని తల్లిదండ్రులు తీవ్రంగా విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు.

అలాగే ప్రస్తుతం విద్యార్థుల బోధనాంశాలలో నీతి కథలు మారల్ పీరియడ్స్ లాంగ్వేజ్ లలో విద్యార్థుల నిజ జీవితానికి అవసరమైన పాఠ్యాంశాలు లేకపోవడం ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఒక లోపంగా కనిపిస్తున్నది.

ఉపాధ్యాయులకు అధ్యాపకులకు విద్యార్థులు పైన ఎలాంటి ద్వేషంతో శత్రుత్వంతో కానీ ఉండరని వారిని సరైన మార్గంలో నడపాలి అన్నదే గురువుల లక్ష్యంగా పనిచేస్తారు తప్ప మరో ప్రయోజనం వారి నుండి కోరుకోరని తెలిపారు.

అందుకోసం సమాజంలో విద్యార్థులను మార్కుల యంత్రాలుగా కాకుండా నైతిక విలువలు పెంపొందించుకోవటానికి పెద్దల పట్ల గురువుల పట్ల వినయ విధేయతలతో ఉండటం తల్లిదండ్రులను గౌరవించడం పాఠశాల స్థాయి నుండి విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఉన్నత పాఠశాల స్థాయి నుండి ఇంటర్మీడియట్ డిగ్రీ ఇంజనీరింగ్ మెడికల్ తదితర కళాశాల యందు సైకలాజిస్టులను నియమించి ఎప్పటికప్పుడు విద్యార్థులలో వస్తున్న పరిణామాలను గుర్తించి వారిని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉంది అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఏపీటీఎఫ్1938 జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి కృష్ణారెడ్డి నాయకులు నరసింహులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులకు అన్ని స్థాయిలలో సదస్సులు నిర్వహించి వారిలో సామాజిక చైతన్యాన్ని పెద్దలు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని పాఠశాల స్థాయి నుంచి పెంపొందించేలా కృషి చేస్తామని తెలిపారు.





# బరువు తగ్గడమే కాదు గుండెకు కూడా మంచిదే..!

బొబ్బర్లు.. వీటిని కొన్ని ప్రాంతాల్లో అలసంద గింజలని కూడా పిలుస్తుంటారు. బొబ్బర్లతో వడలు, పునుగులు, దోశలు ఇలా రకరకాల వంటలు తయారు చేసుకోవచ్చు. బొబ్బర్లు రుచిగా ఉండటమే కాదు.. పోషకాలు అధికంగా ఉంటాయి. బొబ్బర్లలో ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ ఫోలిక్ యాసిడ్, రాగి, ఐరన్, కాల్షియం, మాంగనీస్, మెగ్నీషియం, సోడియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. బొబ్బర్ల మన డైట్‌లో తరచూ తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

**బొబ్బర్లలో ఉండే మరో మంచి భాగం లిగ్నిన్. ఇది ప్రాథమికంగా క్యాన్సర్, స్ట్రోక్, హైపర్ టెన్షన్, బోలు ఎముకల వ్యాధి వంటి అనేక ప్రాణాంతక**

చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది.. బొబ్బర్లు తరచు మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. వీటిలో కరిగే డైటరీ ఫైబర్, ప్రొటీన్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తం ప్లాస్మాలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. బొబ్బర్లలోని ఫైటోస్టెరాల్స్ అనే స్టెరాయిడ్ సమ్మేళనాలు ఉంటాయి. బొబ్బర్లు మన ఆహారంలో చేర్చుకుంటే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హైపర్‌టెన్షన్ ముప్పు తగ్గుతుంది. బొబ్బర్ల గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు.. లిపిడ్ ప్రొఫైల్‌కు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అనేక పరిశోధనలు నిరూపించాయి. షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తుంది.. బొబ్బర్లలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్ వారి డైట్ తరచూ బొబర్లు చేర్చుకుంటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి, డయాబెటిస్ మెల్లిటస్ ముప్పును తగ్గించడానికి సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. బొబ్బర్లలో కొవ్వు, క్యాలరీలు తక్కకువగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడ తాయి. వీటిలో సోడియం కంటెంట కూడా తక్కువగా ఉంటుంది. కొలెస్ట్రాల్ కంటెంట్ సున్నా ఉంటుంది. ఇవన్నీ బరువు తగ్గిగంచడానికి , బరువును కంట్రోల్‌లో ఉంచడానికి తోడ్పడతాయి.




గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. బొబ్బర్లలోని ఫ్లేవనాయిడ్లు, మెగ్నీషియం, పొటాషియం గుండె కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి ఇన్ఫ్లమేటరీ మార్కర్లను తగ్గిస్తుంది. బొబ్బర్లలో డైటరీ ఫైబర్, ప్రొటీన్ సమృద్ధిగా ఉంటాయి, ఇవి చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్, రక్తపోటు స్థాయిలను కంట్రోల్‌లు ఉంచడానికి సహాయపడతాయి. వీటిలో చాలీలో ఫైటోస్టెరాల్ సమ్మేళనాలు కూడా ఉంటాయి, ఇవి శరీరంలో లిపిడ్ ప్రొఫైల్‌ను నిర్వహించడానికి తోడ్పడతాయి. ఈ అనారోగ్యాలకు చెక్ పెడుతుంది.. బొబ్బర్లలో ఉండే మరో మంచి భాగం లిగ్నిన్. ఇది ప్రాథమికంగా క్యాన్సర్ , స్ట్రోక్, హైపర్‌టెన్షన్, బోలు ఎముకల వ్యాధి వంటి అనేక ప్రాణాంతక వ్యాధులను దరిచేరకుండా రక్షిస్తుంది. చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. . బొబ్బర్లలోని అధిక ప్రొటీన్ కంటెంట్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుం ది. చర్మ రంధ్రాలు తెరుచుకొనేలా చేస్తుంది. వాటిలోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఎ, సి చర్మ కణాలను రక్షిస్తాయి. తద్వారా మృదువైన, ఆరోగ్యకరమైన చర్మం పొందవచ్చు.

# గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా..



గుడ్లలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. పిల్లలు, పెద్దలు ఎక్కువగా తింటారు. కాబట్టి, ఎక్కువగా తీసుకొస్తారు. అయితే, వీటిని ఎక్కువ రోజులు అలానే తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. ఫ్రిజ్‌లో.. సాల్మెనెల్లా బ్యాక్టీరియా గుడ్ల షెల్, లోపల ఉంటుంది. ఈ బ్యాక్టీరియా పెరుగుదల గది ఉష్ణోగ్రత కంటే చల్లగా ఉంటుంది. ఫ్రిజ్లో పెడితే బ్యాక్టీరియా గుడ్డుపైనే కాకుండా మిగతా పదార్థాలపై కూడా వ్యాపిస్తుంది. కాబట్టి, వీటిని ఫ్రిజ్‌లో పెట్టొద్దు. గుడ్డు ఎక్కువకాలం తాజాగా ఉండాలంటే వాటిని ఎక్కువగా కదపడకూ డదు. వెడల్పుగా ఉండే భాగాన్ని పై భాగానికి కొంచెం వెడల్పుగా ఉండే భాగాన్ని కింద భాగాన్ని ఉంచాలి. దీని వల్ల ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి. మనం జనరల్‌గా వంటకి రిఫైండ్ ఆయిల్ వాడతారు. ఈ ఆయిల్‌తో రెండు వారాల పాటు గుడ్డు పాడవ్వకుండా చేయొచ్చు. గుడ్డు పెంకుపై కొద్దిగా వంట నూనె వేయండి. గుడ్లు కనీసం 10 నుండి 12 రోజుల వరకూ తాజాగా ఉంటాయి. టిష్యూ పేపర్స్.. గుడ్డు ఎక్కువ రోజులు చెడిపోకుండా ఉండాలంటే ఒక్కో గుడ్డుని టిష్యూ పేపర్స్‌తో



చుట్టి స్టోర్ చేయండి. దీని వల్ల ఈ గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. ఇలాంటి కొన్ని టిప్స్ పాటిస్తే గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కాబట్టి, చక్కగా వీటిని ఫాలో అయి గుడ్లని ఎక్కువరోజులు తాజాగా ఉంచుకోవచ్చు.

# నీళ్లు తాగకూడదు..!






ఏదైనా ఆహారం తినేప్పుడు.. నీళ్లు తాగడం సహజం. అయితే, కొన్ని ఆహారపదార్థాలు తినేప్పుడు.. నీరు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. చాలా ఆహార పదార్థాలతో నీరు తీసుకోవడం సురక్షితం కాదని అంటున్నారు, వీటి కారణంగా అజీర్ణం, అసౌకర్యం కలిగే అవకాశం ఉందని అంటున్నారు. నీటితో కలిపి తీసుకోకూడని ఆహారం పదార్థాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.


అరటిపండులో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. అరటిపండు తినేప్పుడు నీళ్లు ఎక్కువగా తాగితే.. కడుపులోని గ్యాస్ట్రిక్ జ్యూస్‌లు కరిగిపోతాయి. దీని కారణంగా జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని.. అరటిపండ్లు తినేప్పుడు నీళ్లు తాగొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

కమల, ద్రాక్షపండ్లు, బత్తాయి, నిమ్మకాయలు వంటి సిట్రస్ పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ పండ్లు తినేప్పుడు నీళ్లు తాగితే.. కడుపు అసౌకర్యంగా ఉంటుంది, కడుపు పూర్తిగా నిండిన అనుభూతి ఉంటుంది. వాటిని మితంగా తీసుకోవడం, అవి తిన్న తర్వాత గ్యాప్ ఇచ్చి నీళ్లు తాగడం మంచిది.

పెరుగులో ప్రొబయోటిక్స్ మెండుగా ఉంటాయి. ఇది పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పెరుగు తిన్న తర్వాత నీళ్లు తాగితే.. ఈ ప్రొబయోటిక్స్ ఎఫెక్ట్ తగ్గుతుంది.

మసాలా ఆహారం, స్పైసీ ఫుడ్స్‌తో నీళ్లు ఎక్కువగా తాగితే.. అసౌకర్యాన్ని కలిగిస్తాయి. నీరు వేడిని వ్యాపింపజేస్తుంది, మంటను మరింత తీవ్రతరం చేస్తుంది. స్పైసీ ఫుడ్స్ తిన్నప్పుడు నోరు చల్లబరచడానికి పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులు మంచి ఎంపిక. రైస్‌తో పాటు నీళ్లు ఎక్కువగా తాగితే.. జీర్ణక్రి యకు అవసరమైన యాసిడ్స్ డైల్యూట్ అవుతాయి. అన్నం తినేప్పుడు నీరు ఎక్కువగా తాగితే.. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ముఖంపై ముడతలు తగ్గుతాయి..


వయసు పెరిగేకొద్దీ ముఖంపై ముడతలు వస్తాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే ముడతలు తగ్గుతాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకోండి.అందాన్ని పెంచడంలో ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. ముఖ్యంగా ముడతల్ని తగ్గించడంలో కూడా ఇంటి చిట్కాలను వాడొచ్చు. ఇందుకోసం కోడిగుడ్డు తెల్లసొన కూడా హెల్ప్ చేస్తుంది. తెల్లసొన వాడడం వల్ల చర్మంపై ముడతలు తగ్గుతాయి. ఇది చర్మ రంధ్రాల్లోకి చొచ్చుకుపోయి చర్మ రంధ్రాలను క్లీన్ చేస్తుంది. మరి ఈ ఎగ్ మాస్క్ ఎలా ప్రిపేర్ చేయాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి. ముడతలు రావడానికి కారణాలు.. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ ముడతలు పెరుగుతా యి. స్కిన్ కేర్ లేకపోవడం, హై కెమికల్స్ క్రీమ్స్ వాడడం, పోషకాహార లోపం, హైడ్రేషన్ తగ్గడం వల్లే చిన్న వయసులో ముడతలు వస్తాయి. వీటికి ఇంటి చిట్కాలతో చెక్ పెట్టొచ్చు. ఎగ్ వైట్, కాఫీ మాస్క్.. కావాల్సిన పదార్థాలు... 1 కోడిగుడ్డు తెల్లసొన, కాఫీ పొడి -1 చెంచా, టమాట రసం 2 చెంచాలు, తయారీ విధానం.. ముందుగా గుడ్డు తెల్లసొన బీట్ చేయండి. అందులోనే టమాట రసం, కాఫీ పొడి వేసి బాగా కలపండి. ముందుగా ఫేస్‌ని క్లీన్ చేసి ఓ టవల్‌ని వేడి నీటిలో ముంచి బాగా పిండాలి. టవల్ వేడిగా ఉన్నప్పుడే ముఖంపై పెట్టండి. దీంతో చర్మ రంధ్రాలు ఓపెన్ అవుతాయి. ఇప్పుడు గుడ్డులోని తెల్లసొనని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. బెనిఫిట్స్.. వారానికి రెండు సార్లు ఈ ఫేస్ మాస్క్ వాడితో చర్మ మలినాలు తొలగిపోయి మృత చర్మ కణాలు తొలగిపోతాయి. చర్మంపై ముడతలు, ఫైన్‌లైన్లని తగ్గిస్తాయి. ఇది క్లియర్ స్కిన్‌ని అందించి మంచి యాయిశ్చరై జింగ్ లక్షణాలను అంది చర్మాన్ని యవ్వనంగా చేస్తుంది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# వాడుతున్న తేనె మంచిదేనా..?





తేనె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనందరికీ తెలుసు. దీనిలో మెండుగా ఉండే.. ఔషధగుణాలు అనేక ఆరోగ్య సమస్యల నుంచి రక్షిస్తాయి. తేనెలో యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. తేనె, నిమ్మరసం నీళ్లు తాగడం వల్ల పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. తక్షణ శక్తి లభిస్తుంది. రోగనిరోధకతా పెరుగుతుంది. అయితే, మార్కెట్లో కల్తీ తేనె దందా ఎక్కువైంది. చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల నుంచి సుగర్ సిరప్ తయారు చేసి తేనెలో మిక్స్ చేస్తున్నారు. అడవి తేనె అని చెప్పుకూంటూ రోడ్ల పక్కన అమ్మేవారూ.. తేనె పేరిట బెల్లం పాకాన్ని పిండి ఇస్తున్నారు. అయితే, కల్తీ తేనె ఆరోగ్యానికి హాని చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీ తేనెను

ఇంట్లోనే ఎలా గుర్తించాలో ఈ స్టోరీలో చూద్దాం. ఇంట్లోనే తేనె స్వచ్ఛతను గుర్తించడానికి.. వాటర్ డిసోల్యూషన్ టెస్ట్ సహాయపడుతుంది. ఈ టెస్ట్ చేయడానికి, ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ తేనె మిక్స్ చేయండి. ఆ తేనె స్వచ్ఛమైనదైతే.. అది నీటిలో సులభంగా కరగదు.. గ్లాసు అడుగున స్థిరపడుతుంది. ఒకవేళ మీ తేనె నీటిలో సులభంగా కరిగిపోతే.. అది కల్తీదని అర్థం. చాలా కంపెనీలు చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల సిరప్‌లు వేసి తేనె అని నమ్మిస్తున్నారు. ఇవి నీళ్లలో సులభంగా కరుగుతాయి. ఇంట్లోనే తేనె స్వచ్ఛతను గుర్తించడానికి... పేపర్ టవల్ టెస్ట్ సులభమైన పద్ధతి. ఇది చేయడానికి పేపర్ టవల్ షీట్ తీసుకుని దానిపై తేనె వేయండి. తేనె స్వచ్ఛంగా ఉంటే.. పేపర్ టవల్ షీట్ దాన్ని త్వరగా పీల్చుకోలేదు. తేనె చుక్క స్టేబుల్‌గా ఉంటుంది. దాని సహజ స్నిగ్ధత, మందాన్ని ప్రదర్శిస్తుంది. ఒకవేళ పేపర్ టవల్ షీట్ తేనెను త్వరగా పీల్చుకుంటే అది కల్తీ అయ్యిందని అర్థం. దానిలి నీళ్లు, చక్కెర పాకం ఉండొచ్చు. తేనె కల్తీని గుర్తించడానికి.. హీట్ టెస్ట్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. కొంచెం తేనె తీసుకుని.. వేడి చేయండి. స్వచ్ఛమైన తేనె కారామెలైజ్ అవుతుంది, బంగారు రంగులోకి మారుతుంది, మంచి వాసన వస్తుంది. ఒకవేళ తేనె కల్తీదైతే.. తేనె కాలిపోతుంది, కాలిన వాసన వస్తుంది. తేనె రంగు ద్వారా.. దాని స్వచ్ఛతను గుర్తించ వచ్చు. స్వచ్ఛమైన తేనె సాధారణంగా బంగారం, కాషాయం రంగులో ఉంటుంది. తేనె వచ్చే మూలం బట్టి కూడా దాని రంగు కొద్దిగా మారవచ్చు. మీ తేనె చాలా స్పష్టంగా కనిపిస్తే, లేత రంగులో ఉంటే.. దానిలో నీరు, స్వీటెనర్లు యాడ్ చేశారని అర్థం. తేనె కాలక్రమేణా మందంగా మారుతుంది, స్ఫటికలుగా మారుతుంది. ఈ ప్రక్రియ పూర్తిగా సహజమైనది, ఇలా జరిగితే అది స్వచ్ఛమైనదని అర్థం. ఒకవేళ మీ తేనె ఎప్పటికీ స్ఫటికలుగా మారకుండా, ద్రవ స్థితి లోనే ఉంటే.. అది ఉత్పత్తి సమయంలో అధిక వేడి, ప్రాసెసింగ్‌కు గురైందని అర్థం. ఇవి స్ఫటికీకరణకు కారణమయ్యే సహజ ఎంజైమ్‌లు, కణాలను నాశనం చేయ గలవు. వెనిగర్‌ను ఉపయోగించి.. తేనె స్వచ్ఛతను గుర్తించవచ్చు. స్వచ్ఛమైన తేనెకు సహజంగా ఎసిడిక్ స్వభావం ఉంటుంది, వెనిగర్ మాదిరిగానే తక్కువ ఉంటుంది. కాబట్టి ఇది దానితో వెంటనే రియాక్ట్ అవ్వదు. కల్తీ తేనెలో నీరు, చక్కెర యాడ్ చేసి ఉండవచ్చు.

# ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగుతున్నారా..

టీ తాగడం చాలా మందికి ఇష్టం. కానీ, ఎక్కువగా తాగడం వల్ల చాలా సమస్యలు వస్తాయి. రోజుకి రెండు కప్పుల కంటే ఎక్కువగా తాగడం అంత మంచిది కాదు. దీని వల్ల ఏయే సమస్యలు వస్తాయో పూర్తి వివరాలు తెలుసుకోండి. ఆఫీసులో టీ తాగడం వల్ల శరీరానికి, మనసుకి రీఫ్రెష్‌గా ఉంటుంది. ముఖ్యంగా జాబ్ చేసేవారు రోజుకి రెండు సార్ల కంటే ఎక్కువసార్లు తాగుతారు. బాడీ రిఫ్రెష్ అవ్వడానికి అప్పడ ప్పుడు తాగడం మంచిది కాదు. అదే టీ తాగేటప్పుడు విషయాలను గుర్తుపెట్టుకోవాలి.





ప్లాస్టిక్ కప్స్.. చాలా ఆఫీసుల్లో ఎంప్లాయిస్ టీలు ప్లాస్టిక్ కప్పులో తాగుతారు. అయితే, ఇది అస్సలు మంచిది కాదు. వీటి బదులు సిరామిక్ కప్స్‌లో తాగడం, టంబ్లర్ వాడడం మంచిది. ప్లాస్టిక్ కప్పుల నుండి టీ తాగడం వల్ల పేగుల్లో మైక్రోప్లాస్టిక్ కణాలు చేరతాయి. ముఖ్యంగా రోజుకి రెండు, మూడు సార్లు టీ తాగే వ్యక్తులకి ఇవి తాగిన ప్రతిసారి లోపలికి ప్రవేశించి హాని చేస్తాయి. ఇవి క్యాన్సర్‌కి కారణవుతాయి. ఇది ఇలానే కొనసాగితే మీ ఎండోక్రైన్ వ్యవస్థ దెబ్బతిని, పునరుత్పత్తి వ్యవస్థపై కూడా ఎఫెక్ట్ పడుతుంది. దీనిని బట్టి వంధ్యత్వ సమస్యలు కూడా వస్తాయి.




భోజన సమయంలో.. ఆఫీసులో టీ తాగడం వల్ల చాలా మందికి రిలాక్స్‌డ్‌గా ఉంటుంది. బాగా అలసిపోయినప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది. మధ్యాహ్న భోజనానికి గంట ముందు, గంట తర్వాత టీ తీసుకోకపోవడమే మంచిది. టెంపరేచర్.. మీరు ఆఫీస్‌లో ఏసీ రూమ్‌లో కూర్చుని ఉంటారు. ఆ టైమ్‌లో గోరువెచ్చని టీ తాగడం మంచిది. అయితే, ఆఫీస్ బయట వాతావరణాన్ని గమనించాలి. దీని గురించి చెప్పాలంటే, బయట వేడిగా ఉన్న సమయాల్లో ఎక్కువగా టీ తాగడం మానుకోవాలి. పంచదార.. మీరు ఆఫీసులో ఎన్నిసార్లు టీ తాగుతున్నారో మాత్రమే మీరు ట్రాక్ చేస్తారు. కానీ, మీరు చక్కెరని కలిపిన ప్రతిసారి అది మీ రోజువారీ కేలరీలని పెంచుతుంది. రోజుకి సగటున తీసు కునే కేలరీలను 2000 అయితే, మీరు ఆఫీసులో రోజుకి రెండు, మూడు కప్పుల టీ తాగిన ప్రతి సారీ కనీసం ఓ చెంచా చక్కెర కలిపినా, ఆ చక్కెర మాత్రమే మీ శరీరానికి 300 కంటే ఎక్కువ కేలరీలను అందిస్తుంది. ఇది ఊబకాయం, రక్తంలో చక్కెర స్థాయిలు, జీవక్రియ వంటి పనితీరుపై ఎఫెక్ట్ చూపిస్తుంది. ఆఫీసులో పనిచేసినప్పుడు కొన్నిసార్లు అలసటగా అనిపించినప్పుడు కప్పు టీ తాగుతారు. అయితే, రోజుకి రెండు కప్పుల కంటే ఎక్కువగా టీ తాగితే నిద్రసమస్యలు రావడం పక్కా. టీలోని కెఫిన్ మనకు రీఫ్రెష్‌మెంట్ ఇచ్చినప్పటికీ రెండు కప్పులకి మించి తాగొద్దని చెబుతున్నారు నిపుణులు.

# డెస్క్ బాజ్

ఆఫీసుల్లో కుర్చీ మీద కూర్చొని పనిచేయడాన్ని మనం సంతోషంగా భావిస్తాం. అయితే గంటల తరబడి కుర్చీకి అతుక్కుపోయి పనిచేయడం మన ఆరోగ్యానికి హాని చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శారీరక శ్రమలేనివారికి, ఎక్కువసేపు కూర్చువడం, డెస్క్ జాబ్ చేసే వాళ్లకు, నిశ్చల జీవనశైలి పాటిస్తున్నవారికి



మతిమరపు వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. అయినప్పటికీ జీన్స్, వయస్సు, జీవనశైలి ఎంపికలు, హెల్త్ కండీషన్ కూడా మతిమరపు వచ్చే అవకాశాన్ని ప్రభావితం చేయగలవని నిపుణులు చెబుతున్నారు. అయితే శారీరకంగా చురుగ్గా ఉండే వారితో పోలిస్తే నిశ్చల జీవనశైలి ఉన్న వ్యక్తులకు చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని ఒక అధ్యయనం గుర్తిం చింది. శారీరక శ్రమ స్థాయిలతో సంబంధం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం వల్ల చిత్తవై కల్యం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని అధ్యయనం చూపించింది. ఈ జాగ్రత్తలు తీసుకోండి.. కూర్చునే చోట టేబుల్‌ను బాగా పైకి కాకుండా, కిందకు



కాకుండా సరైన పద్ధతిలో అమర్చుకోవాలి. చేతులపై ఒత్తిడి పడకుండా అవి సేదతీరేలా టేబుల్‌పై ఉంచుకునేలా టేబుల్‌ను అమర్చుకోవాలి. కుర్చీని కూడా బాగా ఎత్తులో కాకుండా, బాగా కిందకు కాకుండా కాళ్లను నేలకు ఆనించేలా మాత్రమే కుర్చీ ఉండేలా చూసుకోవాలి. ఎక్కువసేపు కూర్చోకుండా గంట, గంటన్నరకు ఒకసారి లేచి అటూఇటూ నడవాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. శారీరక శ్రమ లేకపోవడం.. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల శారీరక శ్రమ తక్కువవు తుంది, ఇది డిమెన్షియా ముప్పు పెంచుతుంది. రెగ్యులర్ వ్యాయామం మెదడుకు రక్త ప్రవాహాన్ని ప్రోత్సహిస్తుంది, అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. తరచూ వ్యాయామం చేస్తే.. అభిజ్ఞా క్షీణత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నిశ్చల ప్రవర్తన పెరుగుతుంది.. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం నిశ్చల జీవనశైలికి దారి తీస్తుంది. పైన చెప్పినట్లుగా, నిశ్చల ప్రవర్తన అభిజ్ఞా బలహీనత, చిత్తవైకల్యంతో ముప్పుతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. నిశ్చల ప్రవర్తన పెరుగుతుంది.. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం నిశ్చల జీవనశైలికి దారి తీస్తుంది. పైన చెప్పినట్లుగా, నిశ్చల ప్రవర్తన అభిజ్ఞా బలహీనత, చిత్తవైకల్యంతో ముప్పుతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

## టీనేజ్ యువతులకు గుడ్‌న్యూస్..
# ప్రభుత్వం కొత్త పథకం..

తెలంగాణ: మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లతో ప్రస్తుత కాలంలో చాలా మంది టీనేజ్ యువతులు రక్తహీనత, ఐరన్ లోపంతో బాధపడుతున్నారు. శరీరంలో రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిలు తగ్గిపోవడం వల్ల తలెత్తే సమస్యే రక్తహీనత. రక్తహీనతతో శరీరానికి తగినంత ఆక్సిజన్ సరఫరా కాకపోవటంతో పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. టీనేజ్ శరీరంలో వేగవంతమైన మార్పులు జరిగే వయస్సు కాగా.. ఈ సమయంలో శరీరానికి మోతాదులో రక్తం, ఐరన్ అవసరం ఉంటుంది. అయితే చాలా మంది టీనేజ్ యువతులు సరైన పోషకాహారం తీసుకోరు. జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం, పండ్లు, కూరగాయలు, ఐరన్ అధికంగా ఉండే ఆహారాలు తక్కువగా తీసుకోవడం వల్ల ఐరన్ లోపం ఏర్పడుతుంది. వీటితో పాటు ఫోలేట్, విటమిన్ విటమిన్ వంటి సూక్ష్మ పోషకాల లోపం కూడా రక్తహీనతకు దారితీస్తుంది.

ఒక అధ్యయనం ప్రకారం.. తెలంగాణలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న టీనేజ్ అమ్మాయిలలో రక్తహీనత ప్రబలంగా ఉంది. 81.6 శాతం అమ్మాయిలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వీరిలో 32.7 శాతం మంది తీవ్రమైన, 31.8 శాతం మంది మధ్యస్థంగా, 17.1 శాతం మంది తేలికపాటి రక్తహీనతతో బాధపడుతున్నారు. టీనేజ్ అమ్మాయిలు రక్తహీనతతో బాధపడితే.. అది ఆమె భవిష్యత్తు గర్భధారణపై, శిశువు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పుట్టే బిడ్డ బరువు తక్కువగా ఉండడం, గర్భస్రావం వంటి ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యువతులకు గుడ్‌న్యూస్ చెబుతూ.. వారి కోసం కొత్త పథకాన్ని తీసుకొచ్చేందుకు రెడీ అయింది. తెలంగాణలో ఐరన్ లోపం, రక్తహీనత సమస్యలను తగ్గించేందుకు ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 14 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సున్న యువతుల ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు మిల్లెట్ పట్టీలు, పల్లి పట్టీలు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతి యువతికి నెలకు 15 ప్యాకెట్ల చొప్పున ఈ ఆహార పదార్థాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించనున్నారు. ఈ పథకానికి 'ఇందిరమ్మ అమృతం' అనే పేరును పరిశీలిస్తున్నారు, దీనిపై నిర్ణయం త్వరలో సీఎం రేవంత్ తీసుకోనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

## వాతావరణ శాఖ హెచ్చరిక..
# మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్

తెలంగాణ: రానున్న మూడు రోజుల్లో తెలంగాణలో తీవ్రమైన వడగాల్పులు, ఉక్కపోత ఉంటాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ప్రజలు పగటిపూట అత్యవసర పనులుంటే తప్ప ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు.

తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో కాస్త ఉపశమనం పొందిన ప్రజలు, రానున్న మూడు రోజులు తీవ్రమైన వేడిమిని ఎదుర్కోవలసి ఉంటుంది. హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు రానున్న 72 గంటల్లో రాష్ట్రంలో వడగాల్పులు, అధిక ఉక్కపోత ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలపై వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉండనుందని వారు తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వృద్ధులు, పిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులు తెలిపారు.

ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో రానున్న మూడు రోజులు తీవ్రమైన ఉక్కపోత, ఎండలు, వడగాల్పులు తీవ్రంగా ఉండనున్నాయి. ఈ నేపథ్యంలో.. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు పగటిపూట అత్యవసర పనులుంటే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు.

**వడదెబ్బతో ఒక్కరోజే ఏడుగురు బలి, 48 గంటలు మరింత డేంజర్..!**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం విడుదల చేసిన తాజా హెచ్చరికలు మరింత కలవరపాటుకు గురిచేస్తున్నాయి. రానున్న రెండు రోజుల్లో.. తెలంగాణలో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. గురు, శుక్రవారాల్లో ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ తీవ్రమైన వడగాల్పులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అంతే కాకుం డా, చాలా జిల్లాల్లో రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు అధికంగా ఉండి ప్రజలు మరింత ఇబ్బంది పడే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, వాతావరణ శాఖ కొంత ఊరటనిచ్చే సూచనలు కూడా చేసింది. ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వెల్లడించింది. అయినప్పటికీ, అప్పటివరకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్రంలో బుధవారం (ఏప్రిల్ 24) రోజున నమోదైన ఉష్ణోగ్రతలు భయానకంగా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 44.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇది సాధారణం కంటే 3.6 డిగ్రీలు ఎక్కువ కావడం గమనార్హం. ఇతర ప్రాంతాల్లోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 44.3 డిగ్రీలు, మెదక్‌లో 43.4 డిగ్రీలు, రామగుండంలో 42.8 డిగ్రీలు, ఖమ్మం జిల్లాలో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు.

**వడదెబ్బతో మృతి చెందిన వారి వివరాలు..**

నిర్మల్ జిల్లా ముథోల్ మండలం ఆష్టా గ్రామానికి చెందిన గంగారాం (55) కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్‌రావుపేటకు చెందిన కళ్లెం రమేశ్ (54) ఖమ్మం జిల్లా మధిర పట్టణం రామనాథం వీధికి చెందిన శేషాచారి (80)

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని యైటింక్లయిన్‌కాలనీకి చెందిన పుల్లూరి రమేష్‌కుమార్ (37) వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేటకు చెందిన రవళి (35) హైదరాబాద్ చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లింగంపల్లి రైల్వేస్టేషన్ ఆరో ప్లాట్‌ఫాం ప్రాంతంలో గుర్తు తెలియని ఓ యాచకుడు (70) కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలం మార్లవాయి గ్రామానికి

# నిలోఫర్ ఆస్పత్రిలో పాడు పని..






హైదరాబాద్: నిలోఫర్ ఆస్పత్రిలో దాయమ్మ గా పని చేసే మహిళ దగ్గర ఖరీదైన ఇంజెక్షన్లు, మందు లు వెలుగు చూశాయి. సదరు మహిళ ఆస్పత్రిలోకి వచ్చే సమయం లో రెండు సంచులు తీసుకుని వచ్చింది. ఆమె తీరు కాస్త అనుమానాస్పదంగా ఉండటంతో పోలీసులకు విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆమె వద్ద ఖరీదైన మందులు, ఇంజెక్షన్లు వెలుగులోకి వచ్చాయి. మరి వాటిని దొంగతనం చేసిం దా.. లేక బయట నుంచి తెచ్చిందా అనేది తెలియలేదు.

కార్పొరేటు, ప్రైవేటు ఆస్పత్రిలో చేరే స్థోమత లేకనే.. ప్రభుత్వ ఆస్పత్రికి వస్తారు. గవర్నమెంట్ హస్పిటల్‌కి వచ్చే వారిలో ఎక్కువ మంది.. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి, పేద కుటుంబాలకు చెందిన వారే ఉంటారు. కారణం ఉచిత వైద్యం, మందులు కూడా ఫ్రీగానే ఇస్తారనే ఉద్దేశంతో. కానీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పని చేసే కొందరికి ఇవేం పట్టవు. వారి పరిస్థితి గురించి ఏమాత్రం ఆలోచించకుండా డబ్బులు డిమాండ్ చేస్తారు. ఎక్కువ శాతం.. క్లీనింగ్, అటెండెంట్ డ్యూటీ చేసే వారు ఇలా వసూళ్లకు పాల్పడుతుంటారు. ఇచ్చినంత తీసుకోరు.. డిమాండ్ చేస్తారు. డబ్బుల్లేవంటే నానా రచ్చ చేస్తారు. ఇక మరి కొందరు ఓ అడుగు ముందుకు వేసి ఆస్పత్రిలో చేతి వాటం చూపుతూ.. మందులు, ఇంజక్షన్లు, గ్లూకోజు బాటిల్స్‌ను దొంగిలించి.. వాటిని బయట అమ్ముకుంటారు. ఈ కోవకు చెందిన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది.

నిలోఫర్ ఆస్పత్రికి చెందిన మహిళా సిబ్బంది దగ్గర ఇంజెక్షన్లు, సిరంజీలు, ఖరీదైన మందులు వెలుగు చూడటం సంచలనంగా మారింది. ఈ సంఘటన బుధవారం నాడు వెలుగులోకి వచ్చింది. నిలోఫర్ ఆస్పత్రిలో కొన్నాళ్ల పాటు దాయమ్మగా పని చేసిన శాలిని.. ప్రస్తుతం లిఫ్ట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి విధులకు వచ్చే సమయంలో రెండు పెద్ద సంచులు తీసుకుని వచ్చింది. ఆమె ప్రవర్తన కాస్త అనుమానాస్పదంగా ఉండటంతో... అక్కడ విధులు నిర్వహించే పోలీసులు ఆమె దగ్గరకు వెళ్లి ఆరా తీశారు. లిఫ్ట్ ఆపరేటర్‌కు సంచులతో ఏం పని అని ప్రశ్నించారు.

తన బండారం బయటపడుతుందని భావించిన శాలిని.. రివర్స్‌లో పోలీసుల మీదనే తిరగబడింది. వారిపైన అరిచి గోల చేసింది. కానీ పోలీసులు వెనక్కి తగ్గలేదు. మహిళా సిబ్బందిని పిలిపించి శాలిని వద్ద ఉన్న సంచలను చెక్ చేయమని చెప్పారు. సంచులను తెరిచి చూసిన వారు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఎందుకంటే సంచుల్లో ఏకంగా మందుల దుకాణమే కనిపించింది. రూ.6 వేలు, రూ.7 వేలు ఖరీదు చేసే ఇంజెక్షన్లు, సిరంజీలు, ఖరీదైన మందులు బయటపడ్డాయి. మరో సంచిలో డబ్బులు బయటపడ్డాయి.

దాంతో పోలీసులు మందులు ఎక్కడవని ప్రశ్నించారు. కోఠి నుంచి వచ్చే సమయంలో కొనుక్కుని వచ్చానని చెప్పింది శాలిని. కానీ అవన్నీ అక్కడ ఆస్పత్రిలోనివే అని పోలీసులు, వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులు షాకింగ్ విషయాలు వెల్లడించారు. రాత్రి సమయాల్లో ఆస్పత్రికి వచ్చే రోగులకు మందులు లేవని బయటకు పంపుతారని చెప్పారు. ఇక ఎమర్జెన్సీ వేళల్లో బయటకు వెళ్లి వచ్చే సరికి లేట్ అవుతుంది. అలాంటి వారిని టార్గెట్ చేసుకుని రెట్టింపు డబ్బులు తీసుకుని మందులు అమ్ముతున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై బుధవారం డ్యూటీ ఆర్ఎంఓ నాంపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శాలిని దగ్గర దొరికిన మందులు స్వాదీనం చేసుకున్నారు.

## వివాదంలో చిక్కుకున్న హైదరాబాద్



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై హైకోర్టు సీరియస్ అయింది. ఈ వ్యవహారంలో హెచ్ఎంఆర్ఎల్ ఎండీకి నోటీసులు జారీ చేసింది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లకు సంబంధించిన వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. దీనిపై అడ్వకేట్ నాగూర్ బాబు పిల్ దాఖలు చేయగా, కోర్టు విచారణ జరిపి తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

హైదరాబాద్ నగర ప్రజారవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోన్న మెట్రో రైల్.. ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. హైదరాబాద్ మెట్రో రై ళ్లలో యథేచ్ఛగా జరుగుతున్న బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంలో హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డికి అత్యవసర నోటీసులు జారీ చేసింది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లకు సంబంధించిన సమగ్ర వివరాలతో కౌంటర్ అఫిడవిట్‌ను తక్షణమే దాఖలు చేయాలని ఆదేశించింది. దీంతో ఈ అంశం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మెట్రో రైళ్లలో చట్టవిరుద్ధంగా బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ.. హైకోర్టులో అడ్వకేట్ నాగూర్ బాబు ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. రోజుకు సుమారు 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైలులో నిబంధనలను తుంగలో తొక్కి అధికారులు ఎలా బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు అనుమతిస్తున్నారని నాగూర్ బాబు తీవ్రంగా ప్రశ్నించారు. ఇది యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు.. తెలంగాణ గేమింగ్ యాక్ట్ 2017 స్పష్టంగా అమల్లో ఉన్నప్పటికీ, లేదా దాని అనుబంధ సంస్థలు ఈ చట్టాన్ని ఉల్లంఘించి ఇల్లీగల్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడానికి భారీగా ముడుపులు తీసుకున్నారని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ అక్రమ లావాదేవీలపై ఎన్‌ఫో ర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చేత సమగ్ర విచారణ జరిపించాలని ఆయన కోరారు. ఈ కుంభకోణం లో ఎంత మంది అధికారులు, ప్రైవేట్ వ్యక్తులు లబ్ధి పొందారో తేల్చాలని డిమాండ్ చేశారు.

ఈ పిటిషన్‌పై గురువారం (ఏప్రిల్ 24) రోజు.. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కీలక విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు విన్న అనంతరం, ప్రతివాదులైన ఎండీకి నోటీసులు జారీ చేశారు.

పూర్తి ఆధారాలు, వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి (ఏప్రిల్ 28, 2025) వాయిదా వేశారు. దీంతో ఈ కేసులో రానున్న రోజుల్లో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు. హైకోర్టు ఈ వ్యవహారాన్ని ఎంత సీరియస్‌గా తీసుకుంటుందో చూడాల్సి ఉంది. ఒకవేళ ఇది నిర్లక్ష్యం తేలితే కఠిన చర్యలు తప్పకపోవచ్చని తెలుస్తోంది.

# శ్రీనివాస్ అఘోరిగా ఎలా మారాడు..?



తెలంగాణ: గత కొద్ది రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరీ నాగసాధువు హల్‌చల్ చేస్తున్నాడు. సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో ఏపీ, తెలంగాణల్లోని ప్రముఖ ఆలయాలను నగ్నంగా దర్శించుకునే ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో కొందరు అతడిని దేవుడి స్వరూపంగా భావించగా.. మరికొందరు మాత్రం అతడి చేష్టల పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఏపీకి చెందిన వర్షిణి అనే అమ్మాయిని ట్రాప్ చేసి పెళ్లి చేసుకోవటంతో అఘోరి వ్యవహారం మరింత హాట్ టాఫిక్‌గా మారింది. అయితే ఇటీవల అఘోరికి సంబంధించిన ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. స్టైలిష్ హెయిర్ కట్‌తో దిగిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

అఘోరి అసలు పేరు శ్రీనివాస్ కాగా.. మంచిర్యాల జిల్లాలోని నెన్నెల గ్రామంలోని ఓ నిరుపేద కుటుంబంలో అతడు జన్మించాడు. ఓ పల్లెటూరు నుంచి వచ్చిన శ్రీనివాస్ అఘోరిగా ఎలా మారాడనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. శ్రీనివాస్ నిజంగా హిమాలయాలకు వెళ్లాడా..? అక్కడే ట్రాన్స్ జెండర్‌గా మారేందుకు అవసరమైన సర్జరీలు చేసుకున్నాడా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ యూట్యూబర్ నా అన్వేషణ అన్వేష్ శ్రీనివాస్ అఘోరిగా ఎలా మారాడనే విషయంపై ఓ వీడియా చేశాడు. అందులో శ్రీనివాస్ అఘోరిగా ఎలా మారాడన్న దానిపై పూస గుచ్చినట్లు వివరించారు. ఆ వివరాలు అతడి మాటల్లోనే..

'శ్రీనివాస్ కటిక పేదరికంలో పుట్టాడు. అతని తల్లిదండ్రులది రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. శ్రీనివాస్ ఓ రోజు సైకిల్ తొక్కుతూ వెళ్తున్నప్పుడూ ప్రమాదవశాత్తు వరిబీజం (హైడ్రోసిల్) బారిన పడ్డాడు. ఆపరేషన్ తర్వాత వరిబీజం తీసేశారు. ఆ తర్వాత గ్రామంలోని పకోడీలు, శనగిపిండి ఐటమ్స్ తినటం వల్ల మరో వరిబీజం కూడా డ్యామేజ్ అయింది. ఆ తర్వాత ఇన్‌ఫెక్షన్ బారిన పడటంతో మర్మాంగాలు పూర్తిగా తొలగించాలని డాక్టర్లు చెప్పారు. లేదంటే ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు. ఆ సర్జరీకి దాదాపు రూ.3 లక్షల ఖర్చు అవుతుంది. డబ్బుల్లేక ఏం చేయాలో తెలియక శ్రీనివాస్ హిజ్రా వేశంతో ముంబై పారిపోయాడు. ముంబైలో హిజ్రా అని చెప్పి అక్కడ నిజమైన హిజ్రాలను మోసం చేసి ఉచితంగా ఆపరేషన్ చేయించుకున్నాడు.

ఆ తర్వాత ముంబై రోడ్లపై కొన్ని రోజులు భిక్షాటన చేశాడు. అదే సమయంలో కొన్ని మీడియా ఛానెళ్లలో నాగసాధు గురించి ప్రత్యేక కథనాలు వచ్చాయి. ఆ కాన్సెప్ట్ మనోడికి బాగా నచ్చింది. నాగసాధు, అఘోరికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని భావించాడు. అంతే.. ఆ తర్వాత రూ.5 పౌడర్ రాసేసుకొని.. లిప్‌స్టిక్ రాసుకొని అఘోరి వేశం కట్టాడు. ఆ తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ల్యాండ్ అయి ఇప్పుడు హల్‌చల్ చేస్తున్నాడు.' అని నా అన్వేషణ అన్వేష్ శ్రీనివాస్ గురించి చెప్పాడు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. పూజల పేరుతో ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. న్యాయమూర్తి అతడికి 14 రోజుల రిమాండ్ విధించగా.. ప్రస్తుతం చంచల్‌గూడ జైలుకు తరలించారు.

**అరెస్టుపై స్పందించిన లేడీ అఘోరీ**

పూజల పేరుతో మోసం చేసి బెదిరింపులకు పాల్పడిందనే ఓ మహిళ ఫిర్యాదుతో లేడీ అఘోరీని పోలీసులు అరెస్టు చేశారు. చీటింగ్, బెదిరింపుల కేసులు నమోదు చేసిన మోకిలా పోలీసులు. నేడు కోర్టులో హాజరు పరచనున్నారు. కాగా, తనను జైలుకు పంపినా వర్షణితోనే ఉంటానని అఘోరి తెగేసి చెబుతోంది. ఇదిలా ఉండగా.. వర్షిణి బలవంతపు పెళ్లి వ్యవహారం కూడా గతంలో చర్చనీయాంశ మైంది. తాజా అరెస్టుతో ఈ కేసు కొత్త మలుపు తిరిగింది.

తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన లేడీ అఘోరీ నాగసాధును పోలీసులు మంగళవారం ఉత్తర్‌ప్రదేశ్‌లో అరెస్టు చేశారు. ఆమెతో పాటు ఇటీవల అఘోరిని పెళ్లి చేసుకున్న వర్షిణిని కూడా అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. పూజల పేరిట రూ.10 లక్షలు తీసుకుని మోసం చేసిందని.. అడిగితే బెదిరింపులకు పాల్పడిందని ఓ మహిళ చేసిన ఫిర్యాదు మేరకు మోకిలా పోలీసులు అఘోరీపై చీటింగ్, బెదిరింపుల కేసులు నమోదు చేశారు.

అఘోరిని అరెస్టు చేసిన పోలీసులు నేడు దాదాపు రెండు గంటల పాటు విచారించారు. ఆ తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, అనంతరం కోర్టులో హాజరు పరచారు. అరెస్టుపై స్టేషన్ ఎదుట మీడియాతో మాట్లాడిన అఘోరి.. చట్టం తన పని తాను చేస్తుందని చెప్పారు. తాను పోలీసులకు, కోర్టుకు సహకరిస్తానని వెల్లడిం చారు. ప్రస్తుతం తాను జైలుకు వెళ్ళినా.. తన భార్య వర్షిణి తనతోనే ఉంటుందని తెలిపింది.

బాధిత మహిళ ఫిర్యాదు వివరాల ప్రకారం.. ఆరు నెలల క్రితం లేడీ అఘోరితో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత తరచుగా ఫోన్‌లో సంప్రదిస్తూ వ్యక్తిగత వివరాలు తెలుసుకుని, పూజలు చేస్తే జీవితంలో మేలు జరుగుతుందని నమ్మించింది. పూజ ఖర్చుల పేరిట మొదట రూ.5 లక్షలు, తరువాత మరో రూ.5 లక్షలు లేడీ అఘోరి అకౌంట్లో జమ చేయించిందని బాధితు రాలు వెల్లడించింది. ఆ తర్వాత పూజలు చేయకపోగా.. తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వలేదు. చివరకు మోసపోయినట్లు గ్రహించిన అఘోరి పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అఘోరిని అరెస్టు చేశారు. గత కొన్ని నెలలుగా లేడీ అఘోరి, వర్షిణిల వ్యవహారం మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మా కుమార్తెను మాయ మాటలతో లోబరుచుకుని, కేదార్నాథ్‌లో బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని వర్షణి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వీరి పెళ్లికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే. అంతేకాక, అరెస్టు చేసే ప్రయత్నం చేస్తే ఆత్మహత్య చేసుకుంటామని ఈ జంట ఓ సెల్ఫీ వీడియో ద్వారా హెచ్చరించటమూ ఇటీవల కలకలం రేపింది. తాజాగా అఘోరి అరెస్టుతో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది.

## స్మితా సబర్వాల్ తప్పేమీ లేదు..

ఖైరతాబాద్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి తన వ్యాఖ్యలతో మరోసారి రాజకీయ వర్గాల్లో దుమారం రేపారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయిన దానం నాగేందర్.. మొన్నటివరకు గులాబీ పార్టీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన విషయం తెలిసిందే. కాగా.. ఇప్పుడు రూట్ మార్చేసి.. కేసీఆర్ మీద కాస్త పాజిటివ్‌గా మాట్లాడటం మొదలుపెట్టారు. ఆ మధ్య ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేసీఆర్‌ను పొగిడి.. హస్తం నేతలను ఆశ్చర్యపరిచిన దానం.. ఇప్పుడు మళ్లీ అలాంటి వ్యాఖ్యలే చేసి అవాక్కయ్యేలా చేశారు.

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరలో నిర్వహించబోయే సభ విజయవంతం అవుతుందని దానం నాగేందర్



ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడటానికి ప్రజలు ఆసక్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. "కేసీఆర్ సభకు భారీగా జనం వస్తారు. ప్రజలు ఆయనను చూడటానికి ఆసక్తిగా ఉన్నారు." అని దానం నాగేందర్ స్పష్టం చేశారు. కేసీఆర్ సభకు ప్రజల నుంచి భారీ స్పందన వస్తుందని దానం నాగేందర్ అంచనా వేశారు.

మరోవైపు.. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై సీనియర్ ఐఏఎస్ అధికారి, తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న స్మితా సబర్వాల్ చేసిన రీట్వీట్ వివాదంపై కూడా దానం నాగేందర్ స్పందించారు. స్మితా సబర్వాల్ రీట్వీట్ చేయటంలో తప్పేమీ లేదన్నారు.. ఆమె వాస్తవాన్నే ట్వీట్ చేశారని దానం నాగేందర్ అభిప్రాయపడ్డారు. "స్మితా సబర్వాల్ ట్వీట్‌లో తప్పేం లేదు. ఆమె వాస్తవాన్నే ట్వీట్ చేశారు. ఆమె ప్రభుత్వాన్ని ఉద్దేశించి ట్వీట్ చేసినట్లు లేదు. ఇదే విషయంలో సీఎస్ శాంతి కుమారిపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా పునరా లోచన చేస్తుందని అనుకుంటున్నా." అని దానం ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

ఈ రెండు విషయాల్లో దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో పలు చర్చలకు దారితీస్తున్నాయి. కేసీఆర్ సభపై దానం చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపగా.. స్మితా సబర్వాల్ ట్వీట్‌పై చేసిన కామెంట్లు.. అధికార పార్టీలో చర్చనీయాంశమయ్యాయి. దానం నాగేందర్ వ్యాఖ్యలు రానున్న రోజుల్లో రాజకీయంగా ఎలాంటి పరిణామాలకు దారి తీస్తాయో వేచి చూడాలి.

## అంగట్లో సరుకుల్లా బర్త్ సర్టిఫికేట్లు..

హైదరాబాద్: హైదరాబాద్‌లో నకిలీ పత్రాల ముఠా అరెస్ట్ వ్యవహారం దేశ భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. నార్సింగి మున్సిపాలిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగితో పాటు మరో ముగ్గురు ఏజెంట్లు, ఇద్దరు బంగ్లాదేశీయులు కలసి నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు సృష్టించి, పాస్‌పోర్ట్‌లకు దరఖాస్తు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ చర్యలు ఉగ్రవాదులకు దేశంలో చొరబడేందుకు మార్గం కల్పించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగంలోని కొందరు వ్యక్తులు స్వార్థపూరితంగా వ్యవహరిం చడం వల్ల దేశ భద్రత ప్రమాదంలో పడుతోంది. వ్యవస్థలోని అవినీతిని, బాధ్యతారాహిత్యాన్ని కూడా తెలియజేస్తున్నాయి. దేశంలో అక్రమంగా ప్రవేశించిన ఇద్దరు బంగ్లాదేశీయులకు నకిలీ బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులు జారీ చేసి వారు పాస్‌పోర్ట్ పొందేలా చేసిన ఘటనలో హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నార్సింగి మున్సిపాలిటీ ఔట్‌సో ర్సింగ్ ఉద్యోగి జి.సుధీర్ కుమార్ , మహ్మద్ ముఖీబ్, టి.సాయి కిరణ్, జి.రంజనీకాంత్ , బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ హసిబుల్, రోహన్ షాలను అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు హసిబుల్ ఢాకా నుంచి నాలుగేళ్ల క్రితం రూ.25 వేలు చెల్లించి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించాడు. కోల్‌కతాలో జోవన్ చౌదరి అనే నకిలీ పేరుతో ఆధార్ కార్డు పొందాడు. అక్కడ కరాటే కోచ్‌గా పనిచేస్తూ.. 2023లో మలక్‌పేట్‌కు చెందిన జయాచౌదరితో ఫేస్‌బుక్ ద్వారా పరిచ యం పెంచుకున్నాడు. తాను కోల్‌కతా పౌరుడినంటూ నమ్మించి ఆమెను వివాహం చేసుకున్నాడు. మలక్‌పేట్‌లో నివాసం ఉంటున్న హసిబుల్.. నార్సింగి మున్సిపాలిటీ ఉద్యోగి సుధీర్‌కు రూ.15,000 లంచం ఇచ్చి నకిలీ జనన ధ్రువీకరణ పత్రం సేకరించాడు. తరువాత ఓటరు కార్డు కూడా పొందాడు. ఇదే మార్గంలో బంగ్లాదే శ్‌కే చెందిన రోహన్ షాకూ నకిలీ బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు ఇప్పించాడు. వీరిద్దరూ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేయగా.. అనుమానాస్పదంగా ఉండటం తో టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగింది. మఫ్టీలో నార్సింగి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిన పోలీసు లు ఫేక్ బర్త్ సర్టిఫికేట్ కావాలని అడగగానే సుధీర్ అంగీకరించడంతో బండారం బయటపడింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# ఇది మీ టర్నింగ్ పాయింట్ అవ్వొచ్చు

## ‘వేవ్స్’కు పిలుపునిచ్చిన చిరంజీవి



అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను నిర్వహించనుంది. ముంబయిలో మే 1 నుంచి 4 వరకు జరగనుంది. అది ప్రతిభను నిరూపించుకునే వేదిక అని వేవ్స్ అడ్వైజరీ బోర్డులో సభ్యుడు, ప్రముఖ నటుడు చిరంజీవి పేర్కొన్నారు. ఈ మేరకు http://www.wavesindia.orgలో రిజిస్ట్రేషన్ చేసుకుని, ఈవెంట్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

“నేను మొగల్తూరు నుంచి భారీ ఆశలతో వచ్చానని మీలో చాలామందికి తెలుసు. నా నట ప్రయాణం కాలేజ్‌లో ప్రారంభమైంది. ఎలాగైనా సినిమాల్లోకి వెళ్లాలనేది నా కల. దాని కోసం ముందడుగేశా. ‘వేవ్స్’ మీకు ఫస్ట్ స్టెప్‌లాంటిది. మీ డ్రీమ్స్ నెరవేరేలా చేస్తుంది. మీ కెరీర్ టర్నింగ్ పాయింట్ కావొచ్చు” అని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో పలు రంగాల ప్రముఖులు పాల్గొననున్నారు. ‘స్టార్టప్ బూత్ బుకింగ్ అండ్ ఇన్వెస్టిమెంట్ పిచ్ ఆపర్చునిటీస్’ విభాగంలో ఆసక్తిగల వారు తమ ఆయా రంగాల గురించి ఆలోచనలు పంచుకోవచ్చు. తమ ప్రొడక్ట్స్ గురించి చెప్పొచ్చు.

# జూన్ 14న గద్దర్ సినీ పురస్కారాల ప్రదానోత్సవం




ప్రపంచంలో ఎక్కడ గొప్పగా సినీ పురస్కార వేడుకలు జరుగుతాయో… అంతకుమించి హైదరాబాద్ నగరంలో గద్దర్ చలన చిత్ర పురస్కార ప్రదానోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ప్రతి చోటా మాట్లాడుకునే స్థాయిలో ఈ వేడుక ఉంటుందని, అందుకు కావల్సిన అన్ని సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్‌లో తెలుగు చలనచిత్ర అభివృద్ధి సంస్థ (ఎఫ్.డి.సి) ఆధ్వర్యంలో గద్దర్ సినీ పురస్కారాల సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరై పురస్కార జ్యూరీ కమిటీ ఛైర్మన్ జయసుధకు ఎంట్రీల జాబితాని అందజేశారు.

అనంతరం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ “తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్ట మొదట ఇస్తున్న చలన చిత్ర పురస్కారాలు ఇవి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ తెలంగాణ రాష్ట్ర రాజధానిలో ఉన్నప్పటికీ, దశాబ్దకాలంగా ఎలాంటి పురస్కారాలకి, ప్రోత్సాహానికీ నోచుకోలేకపోయింది. ఇలాంటి నిర్లక్ష్యం మంచిది కాదని ముఖ్యమంత్రి, ప్రభుత్వం భావించి పురస్కారాల్ని ప్రదానం చేయాలని నిర్ణయించారు. సమాజంలో అంతర్భాగమైన మన కళలు, సంస్కృతిని సినిమాలతో ఖండాంతరాలకి వ్యాపించేలా చేస్తున్న చిత్ర పరిశ్రమని కాంగ్రెస్ ప్రభుత్వాలు అడుగడుగునా ప్రోత్సహిస్తూ వచ్చాయి. దూరంగా ఉన్న తెలుగు సినిమా పరిశ్రమని హైదరాబాద్ నగరానికి తీసుకొచ్చారు నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు. వారి హయాంలోనే ఇక్కడ పరిశ్రమ అభివృద్ధి చెందింది. ఈ మాధ్యమాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత పాలకులపై ఉంది. తెలుగు సినిమాలకే కాకుండా, ఉర్దూ మాధ్యమంలోని సినిమాల్ని కూడా ప్రోత్సహించాలని నిర్ణయించాం. తెలంగాణ సంస్కృతిని, తెలంగాణ గుండెచప్పుడుని తన కళల ద్వారా విశ్వవ్యాప్తం చేయడంతోపాటు, రాష్ట్ర సాధన కోసం పాదయాత్ర చేసిన గద్దర్ పేరుపై ఈ పురస్కారాల్ని ప్రదానం చేస్తుండడం ఆనందంగా ఉంది” అన్నారు. నిష్పక్షపాతంగా పురస్కారాల ఎంపిక ప్రక్రియ జరగాలని జ్యూరీ కమిటీకి ఆయన సూచించారు.

తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్ దిల్‌రాజు మాట్లాడుతూ “ఈ కార్యక్రమంలో ఎంతో ఆర్భాటంగా లోగోని ఆవిష్కరించాలనుకున్నాం. పోప్ ఫ్రాన్సిస్ మృతిపట్ల లోగో ఆవిష్కరణని వాయిదా వేశాం. మే చివరికంతా జ్యూరీ పురస్కారాల ఎంపిక ప్రక్రియని పూర్తి చేస్తుంది. జూన్ 14న ఘనంగా గద్దర్ చలన చిత్ర పురస్కారాల ప్రదానోత్సవాన్ని నిర్వహిస్తాం” అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి నివాళులతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పురస్కారాల జ్యూరీ కమిటీ ఛైర్మన్ జయసుధ, ఐ అండ్ పీఆర్ కమిషనర్ హరీశ్, జ్యూరీ సభ్యులు శివ నాగేశ్వరరావు, జీవిత, కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# నా జాతకం చూసి నేను నటుణ్ని కాలేనన్నారు!



వైవిధ్యభరితమైన కథలతో సినీప్రియుల్ని మెప్పిస్తూ.. హీరోగా తనపై అంచనాల్ని అంతకంతకూ పెంచుకుంటూ వెళ్తున్నారు ప్రియదర్శి. ఇటీవలే ‘కోర్ట్..’ చిత్రంతో మరో చక్కటి విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఆయన ఇప్పుడు ‘సారంగపాణి జాతకం’తో అలరించేందుకు సిద్ధమయ్యారు. మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రమిది. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. ఇది ఈ నెల 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు ప్రియదర్శి.

**‘కోర్ట్’ లాంటి విజయం తర్వాత వస్తున్న చిత్రమిది. ఏమైనా ఒత్తిడి ఉందా?**

“ఒత్తిడి ఏమీ లేదు. ‘కోర్ట్’ లాంటి విజయం తర్వాత ‘సారంగపాణి జాతకం’ లాంటి మంచి కథతో ప్రేక్షకుల్ని పలకరించనున్నందకు ఆనందంగా ఉంది. దీనిపై నేను చాలా నమ్మకంగా ఉన్నా. నిజానికిది గతేడాది చివర్లో రావాల్సిన సినిమా. రకరకాల కారణాల వల్ల ఆలస్యమై ఈనెల 25న తెరపైకి రానుంది. తనికెళ్ల భరణి, నరేశ్, అవసరాల శ్రీనివాస్ ఇలా అనుభవజ్ఞులైన అద్భుత నటులు చాలా మంది దీంట్లో ఉన్నారు. వాళ్లంతా ప్రేక్షకుల్ని అలరిస్తారు”.

**ఈ కథలోకి మీరెలా వచ్చారు? ఈ చిత్రంతో ప్రేక్షకులకు మీరేం చెప్పనున్నారు?**

“నేను దర్శకుడు ఇంద్రగంటితో ఒక ఫొటో దిగితే చాలనుకునేవాణ్ని. అలాంటిది ఆయనే ఓరోజు నన్ను పిలిపించి.. మనం ఒక సినిమా చేద్దామంటే చాలా ఆనందంగా అనిపించింది. ఇదొక జాతకాల పిచ్చోడి కథ.. టైటిల్ ‘సారంగపాణి జాతకం’ అనుకుంటున్నా అని చెప్పగానే అద్భుతంగా అనిపించింది. ఇక ఆయనతో నా ఫస్ట్ డే షూటింగ్ అయితే ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ప్రతి ఒక్కరికీ ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నా. ఈ చిత్రం ద్వారా జాతకాల్ని నమ్మండని కానీ, నమ్మొద్దని గానీ మేము ఏం చెప్పడం లేదు. ఒకరి నమ్మకాల్ని మరొకరిపై రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూపించనున్నామంతే. ఇది అందర్నీ నవ్వించే సినిమా. దీన్ని కాస్త ముందుగానే ప్రీమియర్ల రూపంలో ప్రేక్షకులకు చూపించనున్నాం. నచ్చితేనే థియేటర్లకు రండి అని చెప్పనున్నాం”.

**మీరు నిజ జీవితంలో జాతకాల్ని నమ్ముతారా? ఎప్పుడైనా జాతకం చెప్పించుకున్నారా?**

“ఈ సినిమాలో చూపించినంత కాదు గానీ నేను జాతకాల్ని కొంత నమ్ముతాను. నాకు ఇండస్ట్రీలోకి వచ్చాక బాగా అర్థమైంది ఏంటంటే ఇక్కడ ఏదీ మన నియంత్రణలో ఉండదు. నేను ఇండస్ట్రీలోకి రాకముందు ఓసారి మా అమ్మ నా జాతకాన్ని ఓ జ్యోతిష్కుడికి చూపించింది. అతనది చూసి నేనసలు యాక్టర్ అవ్వనని చెప్పాడు. అది విని కాస్త బాధపడ్డా.. తర్వాత దాన్నంత పట్టించుకోలేదు. నాకు నచ్చింది నేను చేస్తా.. ఎక్కడో ఉన్న గ్రహం కలవకపోతే నేనేం చేస్తాననుకున్నా. అలా నా ప్రతిభను.. నా జ్ఞానాన్ని నమ్ముకుని ఈ పరిశ్రమలోకి వచ్చా. చేసే పనిని నమ్ముకుని ప్రయాణం సాగిస్తున్నా”.

**మీ కొత చిత్ర విశేషాలేంటి?**

“ఏషియన్ సినిమాస్ సంస్థలో ‘ప్రేమంటే’ అనే చిత్రం చేస్తున్నా. జీఏ2 నిర్మాణంలో ‘మిత్రమండలి’ అనే మరో చిత్రం చేస్తున్నా. అలాగే మరికొన్ని కథలు చర్చల దశలో ఉన్నాయి. ప్రస్తుతం నేను బలమైన పాత్రలుండే సినిమాల్ని ఎక్కువ చేయాలని

# మళ్ళీ మంచి సినిమా చేశానని సంతృప్తిగా ఉంది



**నందమూరి కళ్యాణ్ రామ్ తాజా చిత్రం “అర్జున్ S/o వైజయంతి”. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఏప్రిల్ 18న విడుదలైన ఈ మూవీ గురించి విజయశాంతి మాట్లాడుతూ…**

చాలా రోజులవతర్వాత మంచి సినిమా చేశామనే తృప్తి వుంది. ఒక పవర్ ఫుల్ పాత్ర చేయడం జరిగింది. ప్రజలు రాములమ్మని విజయశాంతిని ఎలాంటి పాత్రలో చూడాలని అనుకున్నారో ఈ సినిమాతో అది ఫుల్ ఫిల్ అయ్యింది. ఇప్పుడు యాక్షన్ అనేది ఒకరకంగా నాకు ఛాలెంజ్. కాని నేను చేశాను. యాక్షన్ పెర్ఫార్మెన్స్ ని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. అందరూ వారి పాత్రలని అద్భుతంగా చేశారు. ఈ సినిమాతో తల్లితండ్రులు కొడుకుల బంధాన్ని వారికి ఇవ్వాల్సిన గౌరవాన్ని బలంగా చూపిండం జరిగింది. ఈ కథని దర్శకుడు పర్ఫెక్ట్ గా హ్యాండిల్ చేశారు. చాలా మహిళలు ఫోన్ చేసి సినిమా అద్భుతంగా వుంది, మదర్ అండ్ సన్ ఎమోషన్ కట్టిపడేసిందని చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. పరీక్షల వలన కొందరు చూడలేకపోయారని నాకున్న సమాచారం. రేపటి నుంచి అందరం వెళ్తామని చెబుతున్నారు. రేపటి నుంచి ప్రేక్షకాదరణ ఇంకా అద్భుతంగా వుండబోతోంది” అన్నారు!!

## ఆస్కార్ పురస్కారాల్లో ‘ఏఐ’కు చోటు



వచ్చే ఏడాదికి సంబంధించిన ఆస్కార్ పురస్కారాల వివరాలను ప్రకటించింది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్. 2026 మార్చి 15న 98వ ఆస్కార్ అవార్డుల వేడుక లాస్ ఏంజెలిస్‌లో జరగనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఓటింగ్ విధానంలో పలు మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ అయిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా చూడాలని నిర్ణయించింది. తాజాగా ‘అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్’ అనే విభాగాన్ని ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. ఈ విభాగంలో రెండు దశల్లో ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని, ఫైనల్ ఓటింగ్‌కు ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు ప్రశ్నోత్తరాల టెస్టింగ్ ఉంటుందని తెలిపింది. సినీ పరిశ్రమలో చోటు చేసుకుంటున్న మార్పుల దృష్ట్యా ఈ ఏడాది కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతతో రూపొందించిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. ఏఐ చిత్రాలు ఇతర చిత్రాలపై ప్రభావం చూపవని, మానవ మేధస్సుకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తామని స్పష్టం చేసింది అకాడమీ సంస్థ. 2025 జనవరి నుంచి డిసెంబరు వరకు విడుదలైన చిత్రాలు ఆస్కార్ బరిలో పోటీపడనున్నాయి. మ్యూజిక్ విభాగంలో నామినేషన్ గడువును 2025 అక్టోబరు 15గా నిర్ణయించినట్లు అకాడమీ తెలిపింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,